www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 25 డిసెంబర్ 2025
5

ద్రాక్షారామం పిహెచ్‌సిలో డిఎంహెచ్‌ఒ తనిఖీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

డిఎంహెచ్ఒ డాక్టర్ దుర్గారావు దొర ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రసవాలు జరగాలన్నారు. అలాగే రోగులు హాజరు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అన్ని మందులు సిద్ధం చేసుకోవాలని అన్నారు. వేసవిలో కావలసిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. 21న జరిగినటు వంటి పల్స్ పోలియోకార్యక్రమం గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో డాక్టర్ రత్నసుధ పిహెచ్‌సి వైద్యులు, సూపర్‌వైజర్ పిహెచ్‌సి స్టాఫ్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

మూగ జీవాలకు పశుగ్రాసం కొరత

- యంత్రాల ద్వారా మాసూళ్లతో గడ్డి కొరత
- ట్రాక్టర్ గడ్డి రూ.15 వేల నుంచి రూ.20 వేలు
- ఖర్చు ఎక్కువ దిగుబడి తక్కువ
- ఏడాదికి 18 లక్షల మెట్రిక్ టన్నుల గ్రాసం అవసరం
- పాడి రైతులపై పెరుగుతున్న భారం

ప్రజాశక్తి - రాజోలు

పశువుల పెంపకం రైతులకు భారంగా మారుతోంది. ప్రభుత్వ ప్రోత్సాహం కరువవ్వడంతో కూలీల కొరత వేధిస్తోంది. ఎండుగడ్డి తగినంత లేకపోవడం, పచ్చిక బయళ్లు, ఖాళీ బంజరు భూములు తగ్గిపోవడం వంటి కారణాలతో పశువులకు మేత కరువవుతోంది. దీంతో పశు పోషణ రైతులకు భారంగా మారింది. పూర్వం ప్రతి రైతు కమతం గొడ్లశాల, గడ్డివాము, పాడి పశువులతో కళకళలాడేది. నేడు ఏ రైతు మకాం చూసినా కళ్లాలు కళగా కనిపించట్లేదు. పల్లె ప్రజలు సైతం ప్యాకెట్ పాలపైనే ఆధారపడుతున్నారు. గతంలో ఓ సాధారణ రైతుకు వ్యవసాయంతో పాటు పశువుల పెంపకం ద్వారా అదనపు ఆదాయం చేకూరేది. గేదె పాలు ఇంటి అవసరాలకు పోను, మిగిలిన పాలు విక్రయించుకోవడం ద్వారా కుటుంబ పోషణ జరిగిపోయేది. పల్లె సీమలంటేనే పాడి పంటలకు నెలవు. అటువంటి పల్లెల్లో వ్యవసాయం కళ తప్పుతోంది.

జిల్లా వ్యాప్తంగా పాడి పశువులు

జిల్లాలో తెల్లజాతి పశువుల కన్నా నల్లజాతి గోవులే అధికంగా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 2.29లక్షల పాడి పశువులు ఉండగా వాటిలో 1,53,542 గేదెలు, 75,460 ఆవులు ఉన్నాయి. పంజాబ్ నుంచి ముర్రా జాతి గేదెలను ఎక్కువగా దిగుమతి చేయడం జరిగింది. ఒక గేదె (లేదా) ఆవుకు ఏడాది పొడవునా రెండున్నర ఎకరాల వరి చేలో గడ్డి అవసరం అవుతుంది. గేదె/ఆవు సరాసరిన 150 లీటర్ల వరకు పాలు ఇస్తుంది. కూలి రేట్లు పెరగడంతో వరి మసూళ్లను యంత్రాలతో చేపట్టారు. ఈ కారణంగా ఎండు గడ్డి దొరకట్లేదు. ఎకరం ఎండుగడ్డి మిషన్‌తో కోసినది అయితే రూ.4 వేలు ఉంది. అదే కూలీలతో కోసినదైతే రూ.10 వేలుపైనే పలుకుతోంది. ఒక గేదె/ఆవుకు ఎండుగడ్డి కోసం రూ.25 వేలు ఖర్చు అవుతుంది. పశువుల కాపరికి రోజు కూలీగా రూ.600 నుంచి రూ.700 వరకు చెల్లించాల్సి వస్తోంది. పచ్చిక భూములు, పుంత భూములు లేకపోవడంతో పశువులకు గ్రాసం కొరత ఏర్పడడంతో దాణాలపైనే ఆధారపడుతున్నారు. గేదె ధర రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు ఉండగా ఆవు ధర రూ.40 వేల నుంచి రూ.60 వేలు వరకు పలుకుతోంది. ఇంత ధర పెట్టి కొనుగోలు చేసినా పాలు దిగుబడులు లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. పాలుకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో పాడి పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయి.పాడి పరిశ్రమకు పెద్దపీట వేస్తున్నామని చెప్పే ప్రభుత్వాలు కేవలం ప్రకటనలకే పరిమితయ్యాయనే ఆరోపణలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. గతంలో సైలేజ్ గడ్డిని రైతులకు సబ్సిడీపై అందించేవారు. ప్రస్తుతం ఇవ్వట్లేదు. పశుక్రాంతి పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు పాడి పశువులకు రాయితీ అందించే పథకానికి మంగళం పాడేశారు. పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి సంక్రాంతి పర్వదినాల్లో పాల పోటీలు, పశువుల అందాల పోటీలు నిర్వహించేవారు. నాలుగేళ్లుగా వాటి ఊసేలేదు.పశువులు మరణిస్తే బీమా వర్తించట్లేదు. పశు సమగ్ర క్షేత్రాలు, పశుగ్రాసం కోసం ఇచ్చే ప్రోత్సాహం నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో పాడి పశువుల పెంపకం రైతులకు గుదిబండలా మారింది. తద్వారా పశువుల సంఖ్య గణనీయంగా తగ్గి భవిష్యత్తులో పాడి పరిశ్రమ కనుమరుగై కత్రిమ పాలు, ప్యాకెట్ పాలకే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం ఇపుడు సైలేజ్ గడ్డి స్థానంలో టోటల్ మిక్స్‌డ్ దాణా, సమీకత దాణా అందిస్తోంది.

ట్రాక్టర్‌పై తరలిస్తున్న ఎండుగడ్డి

ఏడాదికి 18 లక్షల మెట్రిక్ టన్నుల గ్రాసం అవసరం.!

ప్రతీ పంటలోను ఎండుగడ్డి మాసూళ్ల రైతు లకు సవాల్‌గా మారుతోంది. ఒకవైపు పంట మాసూళ్లతో పాటు మరోవైపు పశువుల కోసం ఎండుగడ్డి మాసూళ్ల కత్తిమీద సాములా మారింది. తుపాను కారణంగా కురిసిన వర్షాలకు చాలాశాతం ఎండుగడ్డి పొలాల్లో తడిచిపోయింది. 2.29లక్షల పాడి పశువులు ఉండగా వాటిలో 1,53,542 గేదెలు, 75,460 ఆవులు ఉండగా ఏడాదికి ఎండి పశు గ్రాసంగా సుమారు 18 లక్షల మెట్రిక్ టన్నులు కావాల్సి ఉంటుంది. ఈ ఏడాది రెండు లక్షల 52 వేల ఎకరా ల్లో సార్వా సాగు సాగాల్సి ఉండగా 1.69 లక్షల ఎకరాల్లో మాత్రమే వరిసాగు సాగింది. ఇప్పటి వరకు మాసూళ్లు అయిన ఎండుగడ్డి నాలుగు నెలలకు మించి సరిపోదని రైతులు అంటున్నారు. గత పంటలో ట్రాక్టర్ ఎండుగడ్డి రూ.6వేలు ఉంటే ఈసారి రూ.8 వేల నుంచి రూ.10 వేలు వరకు అమ్ముతున్నారు. మిషన్ ద్వారా చుట్టిన మోపు రూ.35కు అమ్ముతున్నారు. తుపానులు, ఆకాల వర్షాలతో ఏడాదిలో సార్వా, దాళ్వా, పంటల్లో సగం గడ్డి మాత్రమే మాసూళ్ల చేయగలుగుతున్నారు.

పశువుల పెంపకం భారంగా మారింది

పాడి పశువుల పెంపకానికి ట్రాక్టర్ ఎండు గడ్డి గతంలో రూ.5 వేలు ఉంటే, ఇప్పుడు రూ.13 వేలు అయ్యింది. పశువులకు వాడే తవుడు గతేడాది 100 కిలోలు రూ.1,600 ఉంటే ప్రస్తుతం క్వింటాలు తవుడు రూ.3,200కి చేరింది. మొక్కజొన్న పిండి 50 కిలోలు రూ.650 ఉంటే రూ.1,200కి పెరిగింది. జొన్నల ధర 100 కిలోలు రూ.1,600 నుంచి రూ.3,200కి పెరిగింది. దాంతో పాటు పశుగ్రాసాలు, కూలి రేట్లు పెరగడంతో పశువుల పెంపకం గిట్టుబాటు కావట్లేదు. పెరిగిన ముడిసరుకు, పశువుల దాణా ధరలు తగ్గించి పాడి పరిశ్రమను ప్రోత్సహించాలి.

-కోన శ్రీనివాస్ ,పాడి రైతు శివకోడు, రాజోలు

తాగునీటి అవసరాల కోసమే జల్ జీవన్

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా వాసుల తాగునీటి అవసరాలను తీర్చడమే జల జీవన్ మిషన్ పథకం లక్ష్యమనికలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. జలజీవన్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీటిని నీటి సరఫరా చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వాటర్ గ్రిడ్ పథకం ద్వారా రూ 1,650 కోట్లతో ప్రాజెక్టును కేంద్రం మంజూరు చేసిందని ఆయన అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బొబ్బర్లంక నుంచి పైపులైన్ల ద్వారా సురక్షిత తాగునీటిని చిట్టచివరి స్థాయి వరకు సరఫరా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఇంజినీర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకే తల మానికమైన ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు నిర్వహణకు అధికారులు పూర్తి సమన్వయం వహించాలన్నారు. జిల్లాలో తాగునీటి పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడానికి కార్యాచరణ సిద్ధమైందన్నారు. మెగా ఇంజినీరింగ్ వారు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్మిస్తున్నారన్నారు. మెగా ఇంజినీరింగ్ వారు రూపొం దించిన పైప్‌లైన్ ఏర్పాటు పవర్ పాయింట్ ప్రజెంటే షన్ను ముందుగా కలెక్టర్ తిలకించారు రహదారులు భవనాలు విభాగం వారు ఏర్పాట్లు రోడ్ల వెంబడి వేస్తున్న పైప్‌లైన్‌కు సంబంధించి రోడ్ల క్రాసింగ్ తాలూకు నష్టాలను అంచనా వేసి నివేదిక సమ ర్పించాలన్నారు. శాఖ జల వనరులు శాఖ వారు కాలువలు వెంబడి పైప్‌లైన్ ఏర్పాట్లులో నష్టాలను గణించాలన్నారు. ఎపిఇపిడిసిఎల్ వారు పైప్‌లైన్ ఏర్పా టు సంబంధించి విద్యుత్ స్తంభాలను మార్పు చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు కాలువలు రోడ్లు వెంబడి ఉన్న ప్రభుత్వ స్థలాలలో పైప్ లైన్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు కాలువలు రోడ్లు మరమ్మతు పనులలో జియోటెక్స్టైల్ ఉపయోగించి రోడ్లు కాలువ ఏటిగట్ల మన్నికను సాధారణం కన్నా 5 సంవ త్సరాలు పాటు పెంచాలన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన నీటిని స్థిరంగా అందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. స్థానికంగా కాలువల ద్వారా సేకరించి శుద్ధిచేసి తాగునీటిని సరఫరా చేస్తున్నప్పటికీ శ్రేయస్కారంగా లేకపోవడంతో నేరుగా గోదావరి నీటిని శుద్ధి చేసి పైప్ లైన్ ద్వారా సరఫరా చేయ డానికి ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ ప్రాజెక్టు నీటి నాణ్యతను మెరుగుపరిచి జిల్లా ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడిపేందుకు దోహదపడనున్నదన్నారు జిల్లా వ్యాప్తంగా గ్రామాలకు, సముదాయాలకి మేజర్, సబ్‌పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తారన్నారు. ముఖ్యంగా గ్రామీణ తాగునీటి సమస్యను పరిష్కరిం చడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ పి.శ్రీకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎవిఎస్.రాజ న్, జల వనరుల శాఖ ఎస్ఇ పి.గోపీనాథ్, డ్రెయినేజీ విభాగం ఇఇ ఎంవివి.కిషోర్, పంచాయతీరాజ్ ఎస్ఇ పులి రామకృష్ణారెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఇ బి.రాము, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ పద్మనాభం, మెగా ఇంజినీరింగ్ ప్రతినిధి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

టెన్త్ మోడల్ ప్రశ్నాపత్రాల అందజేత

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

భీమనపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గిడుగు కుటుంబ సభ్యులచే యుటిఎఫ్ ముద్రించిన మాదిరి ప్రశ్నాపత్రాలను ఆ పాఠశాలలో బుధవారం అందజేశారు. గిడుగు సత్యనారాయణ ఆర్థిక సాయంతో ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం కొప్పిశెట్టి శ్రావణి ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు రిటైర్డ్ ఆర్ఐ గిడుగు సూరిబాబు, వరదా నాగలక్ష్మి నారాయణ, గంధం నారాయణలు మాదిరి ప్రశ్నా పత్రాలను విద్యార్థులకు అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేటూరి వెంకటేశ్వరరావు, కామన మధుసూదనరావు, కృష్ణ, ఆదిమూర్తి, గౌరి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ప్రశ్నాపత్రాలతో విద్యార్థులు

రహదారి నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-మామిడికుదురు

పాశర్లపూడిలంక హైస్కూల్ విద్యార్థులకు బుధవారం నగరం ఎస్ఐ చైతన్య కుమార్ రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత, మహిళల రక్షణపై విద్యార్థులు వివరించారు. వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. మహిళలు వేధింపు లకు గురైతే తక్షణమే కుటుంబ సభ్యులకు లేదా పోలీసులకు తెలపాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటిపల్లిలో సిసి రోడ్డుకు భూమిపూజ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని కోటిపల్లి గ్రామంలో మాధవ నగర్ అగ్నికుల క్షత్రియ కాలనీలో రూ.10 లక్షల తో నిర్మించే సిమెంట్ రోడ్డుకు బుధవారం వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. మార్కెట్ సెంటర్ నుంచి సిమెంట్ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం చేపడతారని సూర్య ప్రకాష్ వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, పెమ్మాడి మల్లేశ్వరరావు, సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు, కూళ్ళ సర్పంచ్ చిల్లే నాగేశ్వరరావు, చిట్టూరి శ్రీను, కర్రి చిట్టిబాబు, మొహమాటి శ్రీరాములు, చెక్కా మహాలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - అమలాపురం

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ వెంబడి సఖినేటిపల్లి మండల ం చింతలమోరి నుంచి మామిడికుదురు మండలం కరువాక వరకూ సుమారు 22.9 కిలోమీటర్ల పొడవునా ఇరువైపులా ఉన్న ఆక్రమణలను కచ్చితంగా సర్వే నిర్వహించాలని, ఆక్రమణదారులను గుర్తించి తొలగింపునకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సర్వే, రెవెన్యూ, జలవనరుల డ్రెయినేజీ విభాగపు ఇంజినీర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జలవనరులు, డ్రెయినేజీ ఇంజినీర్లు, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహిచారు. శంకరగుప్తం డ్రెయిన్ ఆక్రమణల మ్యాప్‌లో రూపకల్పన, డ్రెయిన్ ముగురునీరు మూలంగా చనిపోయిన కొబ్బరి చెట్ల గుణన, కొబ్బరిచెట్లు ఉన్న భూములు జిరాయితీ, ప్రభుత్వ భూములు అన్న కోణంలో నివేదిక రూపకల్పన, ఆక్రమణల తొలగింపునకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సఖినేటిపల్లి, మామిడికుదురు, రాజోలు, మల్కిపురం మండలాలు వారీగా శంకరగుప్తం డ్రెయిన్‌కు సంబంధించి భూములు ఆక్రమణలపై గ్రామాల వారీగా సర్వేయర్లు, తహశీల్దారులతో మ్యాపులు పరిశీలించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆక్రమణలను స్పష్టంగా గుర్తించారు. అదే విధంగా ఆక్వా చెరువులు ఏ మేరకు విస్తీర్ణంలో ఉన్నది గుర్తించాలన్నారు. హైడ్రాలిక్ తదితర సాంకేతిక అంశాలు ఆధారంగా సర్వే నిర్వహిస్తే మరింత స్పష్టత వస్తుందన్నారు. ఒక వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేసి డ్రెయినేజీ చుట్టు పక్కల స్థలాల వివరాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ కె.మాధవి, డ్రెయినేజీ విభాగం ఇఇ ఎంవివి.కిషోర్, తహశీల్దార్లు భాస్కర్ సునీల్‌కుమార్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జి గ్రూపులకు అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఎపి ఎం.రమణ అధ్యక్షతన ఎస్‌హెచ్‌జి గ్రూపులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎజెడ్ కంపెనీ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో పుష్కలంగా వనరులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాన్ని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ సదస్సులో యానిమేటర్లు, ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామ పంచాయతీగా 'మొసలపల్లి'

- రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు
- సర్పంచ్ దంతులూరి ఉమాదేవి

ప్రజాశక్తి - అంబాజీపేట

మొసలపల్లిలో గడిచిన ఐదేళ్ల కాలంలో సుమారు రూ.రెండు కోట్లతో ప్రభుత్వ భవనాలు, పైపులైన్లు, సిసి రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని సర్పంచ్ దంతులూరి ఉమాదేవి తెలిపారు. ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఉపాధిహామీ నిధులు రూ.1.13 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు, రూ.40 లక్షలతో సచివాలయ భవనం, రూ.5 లక్షలతో గరువు అంగన్‌వాడీ సెంటర్ సిసి రోడ్డు, రూ.10 క్షలతో ఇరుసుమండ సరిహద్దు నుంచి దుర్గ ఇంటి వరకూ సిసి రోడ్డు, రూ.10 లక్షలతో న్యూకాలనీ ఇంటర్నల్ రోడ్డులు, రూ.17.5 లక్షలతో వెల్‌నెస్ సెంటర్‌కి రూ. ఐదు లక్షల పనులు పూర్తయ్యాయన్నారు. రూ.21.8 లక్షలతో రైతు భరోసా కేంద్రం రూ.5 లక్షల పనులు పూర్తయిందన్నారు.

ఐదో ఆర్థిక సంఘం నిధులతో ఆరు పనులు

రూ. 2 లక్షలతో ఎంపిపి స్కూల్ నుంచి కట్టా సాయిబాబు ఇంటి వరకు సిసి రోడ్డు, రూ.2 లక్షలతో జగ్గన్న తోట ప్రభల తీర్థం వద్ద సిసి రోడ్డు, రూ.4.36 లక్షలతో న్యూకాలనీ పాంచాల రేవు, రూ.3.33 లక్షలతో బూచివారి ఎస్‌సి పేట పాంచాల రేవు, రూ.3.44 లక్షలతో ఎస్‌టి ఏరియా పాంచాలరేవు, రూ.5.16 లక్షలతో పంచాయతీ చెరువు పూడికతీత పనులు చేయించామని సర్పంచ్ తెలిపారు.

మండల పరిషత్తు నిధులతో మూడు పనులు

రూ.మూడు లక్షలతో కట్టా ఏడుకొండలు ఇంటి నుంచి దొమ్మేటి శ్రీను ఇంటి వరకు సిసి రోడ్డు, రూ.2 లక్షలతో కాండ్రేగుల సత్యనారాయణ ఇంటి నుంచి బొక్కా వెంకటరెడ్డి ఇంటి వరకూ సిసి రోడ్డు, రూ.2.50 లక్షలతో పాత వాటర్ ట్యాంక్ వద్ద సిసి డ్రెయినేజీ నిర్మించామని సర్పంచ్ తెలిపారు. జెడ్‌పి నిధులు రూ.20 లక్షలతో నక్కావారిపేట నుంచి గరువు వరకు గ్రావెల్ రోడ్డు, రూ.62 లక్షలతో జల జీవన్ మిషన్ నిధుల ద్వారా ఇంటింటికీ కుళాయి, స్వచ్ఛాంధ్ర నిధులు రూ.3 లక్షలతో టాయిలెట్ లు, సైక్లోన్ ఫండ్ రూ.16 వేలతో గరువు అంగన్ వాడీకి కంచె, నాడు-నేడు నిధులు రూ.5.50 లక్షలతో ఎంపిపి స్కూల్ ఆధునికీకరణ, రూ.1.50 లక్షలతో పంచాయతీ ఏరియాలో అంగన్‌వాడీ కేంద్రం వరకు ఆధునికీకరణ, అంబటివారిపేట ఎస్‌సి ఏరియా కత్తుల గోవింద రావు ఇంటి వద్ద నుంచి మొసలపల్లి మెయిన్ రోడ్డు వరకూ ఎన్ ఆర్ఇజిఎస్ నిధులు రూ.20 లక్షలతో పనులకు, మొసలపల్లి కౌశిక్ సమీపంలో వంతెన వద్ద శ్మశాన వాటిక అభివృద్ధికి ఒఎన్‌జిసి నిధులు రూ.15 లక్షలతో ఎంఎల్ఎ గిడ్డి శంకుస్థాపన లు చేశారని సర్పంచ్ తెలిపారు. గ్రామ పరిధిలో రూ.65 లక్షలు అంచనా వ్యయంతో ఆరు అభివృద్ధి పను లు చేయటానికి ప్రతిపాదనలు చింతలమ్మ గుడి నుంచి నక్కావారిపేట (ఎస్‌సి ఏరియా) వంతెన వరకు సిసి రోడ్డు, మొసలపల్లి గ్రామపంచాయతీ పరిధి న్యూ కాలనీకి సిసి రోడ్డు, నేదునూరి శ్రీనివాసరావు ఇంటి నుంచి దంతులూరి లక్ష్మి నరసింహరాజు పొలం వరకు (ఎస్‌సి ఏరియా) సిసి రోడ్డు, కాగితా పల్లి భద్రం ఇంటి నుంచి వేదుల సాయిబాబు ఇంటి వరకు సిసి డ్రెయిన్, వేదుల సాయిబాబు ఇంటి నుంచి డొక్కా విశ్వనాథ శాస్త్రి ఇంటి వరకు సిసి డ్రెయిన్, బొక్కా వెంకటేశ్వరరావు ఇంటి నుంచి బొక్కా శ్రీనివాసరావు ఇంటి వరకు సిసి డ్రెయిన్ వరకూ ఆరు ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ పనులకు పూర్తి నిధులు మంజూరై పనులు పూర్తి అయితే మండల పరిధిలో మొసలపల్లి ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని సర్పంచ్ దంతూలూరు ఉమాదేవి, శ్రీనివాసరాజు తెలిపారు.

దంతులూరి ఉమాదేవి

పాఠశాలల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

మామిడికుదురు దీప్తి స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పాఠశాలల్లో బుధవారం ముందస్తు క్రిస్మస వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్‌చేశారు. విద్యార్థిని, విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక అలరిం చాయి. ప్రముఖులు వేడుకల్లో పాల్గొన్ని క్రిస్మస్ సందేశం ఇచ్చారు.

మామిడికుదురు: మామిడికుదురు దీప్తి పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు శాంటాక్లాజ్, ఏంజెల్ దుస్తులు ధరించి ఆట పాటలతో సందడి చేశారు. పాఠశాల హెచ్‌ఎం యక్కలదేవర నాగన్నబాబు క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రైస్తవులకు, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల కేంద్రంలో శ్రీసిద్ధార్థ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు లోకానికి ఆదర్శనీయమన్నారు. పాఠశాల ఆవ రణలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ, క్రిస్మస్ ట్రిప్ అలరించాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జీసస్, శాంతాక్లాస్, మేరీమాత వేషధారణలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా ప్రద ర్శించిన క్రిస్మస్ గీతాలు, డ్యాన్సులు వివిధ స్కిట్లు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుణశేఖర్, జెస్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం, మండపేట:** స్థానిక మండపేట ఎంపిఎస్ విద్యా సంస్థల ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మండపేట విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిరిల్ల గణేష్, కళాశాల ప్రిన్సిపాల్ దేవళ్ళ సాయి గంగాధర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వల్లూరు మోడరన్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠశాల హెచ్‌ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు శాంతా క్లాజ్, ఏంజెల్స్ తదితర వేష దారణలల్లో అలరించారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు స్టార్ ఆకారం ఆకట్టుకుంది. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీధర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **కొత్తపేట:** ప్రియదర్శిని బాలవిహార్ స్కూల్లో అరుదైన గ్రీటింగ్ కార్డులన బుధవారం విద్యార్థులు ప్రదర్శించారు. దశాబ్దులుగా విద్యార్థులు ఇచ్చిన గ్రీటింగ్ కార్డులతో వినూత్నరీతిలో క్రిస్మస్ వాల్ అలంకరణ చేసి ప్రదర్శన చేశారు కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ గీతాలు ఆలపించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. ఆకర్షణీయమైన మినీ క్రిస్మస్‌ట్రీలను రూపొందించి ప్రదర్శించిన అనేకమంది చిన్నారులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

మండపేట ఎంపిఎస్ విద్యాసంస్థల్లో..

ఆలమూరు సిద్ధార్థ స్కూల్లో విద్యార్థుల వేషధారణలు

కొత్తపేట ప్రియదర్శని బాలవిహార్‌లో..

'ఉపాధి హామీ' పేరు మార్పుపై ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

ఉపాధి హామీ చట్టం పేరును మార్చడాన్ని నిరసిస్తూ అమలాపురం గడియారస్తంభం సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పేదలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో తీసుకువచ్చిన ఈ చట్టానికి మహాత్మా గాంధీ పేరు పెట్టడం చారిత్రక నిర్ణయమని అన్నారు. ఆ మహనీయుని పేరును తొలగించడం ద్వారా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ అయితా బత్తుల సుభాషిని, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ముషిణి రామకష్ణారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంటెద్దు బాబి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జొన్నాడ కాలువ పరిశుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడ ప్రధాన పంట కాలువ పరిశుభ్రతకు చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం చర్యలు చేపట్టారు. తన సొంత నిధులతో ప్రొక్లెయిన్ ఏర్పాటుచేసి పంట కాలువలోని గుర్రపుడెక్క, తూడు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగింపులు ఆయన పర్యవేక్షణలో చేపట్టారు. శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కొత్తపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్‌డిఒ పి.శ్రీకర్ రబీ సాగుకు పంట కాలువలు పరిశుభ్రత కోసం సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు. రైతులకు ఆటంకం కలుగకుండా సాగునీటిని అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. దీనిపై ఇప్పటికే కాలువల పరిశుభ్రతకు ఖర్చు చేసిన నిధులు విడుదల కాలేదని ఆర్థికంగా ఇబ్బందులు నీటి సంఘ ప్రతినిధులు ఎదుర్కొంటున్నట్లు ఆర్‌డిఒకు శ్రీనివాస్ వివరించానన్నారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి ధరలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు కొబ్బరి మార్కెట్ నందు ధరల హెచ్చుతగ్గులపై మార్కెటింగ్ శాఖ అనుబంధమైన అంబాజీపేట కొబ్బరి మార్కెట్ వర్తకులతో బుధవారం సమావేశం నిర్వహించి కొబ్బరి ధరలు హెచ్చుతగ్గులపై కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో కొబ్బరి ధరలు గత ఏడాది నుంచి అత్యంత ఒడిదుడుకులకు లోనవుతున్నాయని అన్నారు. పలువురు వర్తకులు ప్రసంగిస్తూ 2024 లో తీవ్ర పతనానికి, 2025 లో చరిత్రలో లేనంత రికార్డు స్థాయి రేట్లకు, ఇప్పుడు మళ్లీ సగటు స్థాయి వైపు సర్దుబాటు అవుతున్నాయన్నారు. ఈ మార్పులు డిమాండ్, సరఫరా పరిస్థితులు, పండుగల డిమాండ్, పొరుగు రాష్ట్రాల్లో దిగుబడి తగ్గదల, కేంద్రం నిర్ణయించిన కోప్రా కనీస మద్దతు ధర వంటి అంశాల ప్రభావంతో ఏర్పడుతున్నాయన్నారు. 2024లో కోనసీమలో వెయ్యి పచ్చి కొబ్బరి కాయల ధర సుమారు రూ.9 వేల వరకూ తగ్గిందని 2025 ప్రారంభంలో అదే వెయ్యి కాయల ధర రూ.15 వేల వరకు చేరిందన్నారు. 2025 జూలై నాటికి జాతీయ మార్కెట్లో కోన సీమ కొబ్బరి వెయ్యి కాయల రేటు రూ.19 వేల నుంచి రూ.23 వేల మధ్య కొన్ని లంక గ్రామాల్లో రూ 24 వేల వరకు నమోదైందన్నారు. 2025 సెప్టెంబర్లో కొన్ని ప్రాంతాల్లో 1,000 పచ్చికాయలు రూ.25,000 వద్ద విక్రయమై, ఇది కోనసీమ చరిత్రలో అరుదైన రికార్డు స్థాయి ధరగా పేర్కొన్నారు. ప్రస్తుతం 2025 చివర్లో కొబ్బరి ధరలు మళ్లీ తగ్గ ధోరణి చూపుతూ, అంబాజీపేట వంటి మార్కెట్లలో వెయ్యి పచ్చి కాయలు సుమారు రూ.14 వేలకు పడిపోయాయన్నారు. ప్రస్తుతం కొబ్బరి ధర రూ.14 వేల నుంచి రూ.17వేల వరకు ఉన్నట్లు తెలియజేశారు. దేశవ్యాప్తంగా కొబ్బరి ఉత్పత్తి మెరుగ్గా ఉండటం, కోప్రా, కొబ్బరి నూనె అంతర్జాతీయ ధరలు తగ్గడం వల్ల రైతులకు మార్కెట్లో మెరుగైన రేటు రాలేదన్నారు. ప్రధాన కొబ్బరి రాష్ట్రాల్లో వర్షాభావం, కీటకాలు, తుపానులు వంటి కారణాలతో దిగుబడి తగ్గిపోవడం, కోనసీమపై జాతీయ మార్కెట్ ఆధారం పెరగడానికి కారణమైందన్నారు. సంక్రాంతి, మహా శివరాత్రి వంటి పండుగల డిమాండ్, వేసవి కాలంలో కొబ్బరి నీళ్ల వినియోగం పెరగడం కూడా ధరల పుంజానికి తోడ్పడుతున్నాయన్నారు. దసరా, దుర్గాపూజ, గణేశ్ నవరాత్రి వంటి పండుగల సమయంలో కొబ్బరికాయ డిమాండ్ పెరగడంతో రిటైల్లో ఒక్క కాయ రూ.40లకు రైతు స్థాయిలో రూ.22లకు విక్రయమైనట్లు నివేదికలు తెలుపుతున్నాయన్నారు. పంట పండిన సీజన్‌లో కేంద్ర సంస్థల కొనుగోళ్లను పెంచితే రైతులకు కనీస ఆదాయం భద్రత కలుగుతుందని వర్తకులు కలెక్టర్‌కు వివరించారు. కొబ్బరి రైతులకు కనీస మద్దతు ధర లభించేలా ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి సంప్రదింపులు జరుపుతామని వర్తకులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి కె.విశాలాక్షి, అంబాజీపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, కార్యదర్శి బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రాజపూడి శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాజపూడి శివారులో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్ఐ టి.రఘునాథరావు సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.10,030 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, జూదాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

ముగ్గురు యువకులపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఒక మహిళ ఇంటిలోకి మద్యం మత్తులో ప్రవేశించిన ముగ్గురు యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణంలో నందిరాయి వీధిలో నివాసముంటున్న ఒక మహిళ ఇంటిలోకి మంగళవారం రాత్రి పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు ప్రవేశించారు. మా స్నేహితుడు ఎక్కడ అంటూ ఇంటిలోని సామాన్లు ధ్వంసం చేశారు. ఆ మహిళ కుమార్తెను చంపేస్తామని అసభ్యకర పదజాలంతో బెదిరించారు. ఆ సమయంలో ఆమె కుమారుడు ఇంట్లో లేకపోవడంతో దాడి నుంచి తప్పించుకున్నామని, ఆ ముగ్గురు యువకులతో మాకు ప్రాణహాని ఉందని మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి బాడవ షిరిడి సాయిబాబా ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు బాబా వెండి కిరీటం, అభయ హస్తంతో పాటు వెండి సామగ్రి చోరీ గురయ్యాయని ఆలయ వ్యవస్థాపకులు గంధం వెంకట స్వామి బుధవారం తెలిపారు. దొంగలు తలుపుల బల్లలు కొట్టి వెండి సామగ్రి తోపాటు హుండీ చోరీ చేశారన్నారు. హుండీని ఎత్తుకుపోయిన దానిలో నగదు తీసుకుని, హుండీని కొబ్బరి తోటల్లో వదలేశారన్నారు. వెండి వస్తువుల విలువ సుమారు రూ.2 లక్షలు పైబడి ఉంటుందని తెలిపారు. దీనిపై బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. నగరం ఎస్ఐ చైతన్య కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించారు.

నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - యానాం

విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పలువురు సూచించారు. స్థానిక ఎస్ఆర్కె ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన ఫ్యూచర్ యంగ్ లీడర్స్ బూట్ క్యాంప్ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా పలువురు అతిథులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఏవిధంగా అలవర్చుకోవాలి, భవిష్యత్తు ఏవిధంగా నిర్మించుకోవాలనే అంశాలపై వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసీ, కమ్యూనిటీ మొబిలైజేషన్, స్వచ్ఛ సేవ, ఇతర అంశాలను మాట్లాడారు. అనంతరం జిల్లా యువజన అధికారి తిర్రి గోపి చేతులమీదుగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుగు భాస్కర్‌రెడ్డి, డాక్టర్ టి.ముత్యాలు, ఎస్.శ్రీనివాస్, కె.ప్రసాద్, డాక్టర్ జెవి.సుధాకర్, డాక్టర్ చంద్రశేఖర్, చింతపల్లి కృష్ణసుధాకర్, ఎన్‌వైకె సభ్యుడు మన్నే కిరణ్ పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఉత్తరకంచి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుని కుటుంబానికి జనసేన పార్టీ కార్యకర్తలు ఆర్థిక సాయాన్ని అందించారు. పారిశుధ్య కార్మికుడు కాకడ మహాలక్ష్మి ఇటీవల మృతి చెందాడు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీకి చెందిన పలువురు కార్మికుని కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు శీరం శ్రీను ఆధ్వర్యంలో కార్మికుని కుటుంబానికి నిత్యవసరాలు, కొంత నగదును అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు కుప్పిన శ్రీను, అన్నెం నాగు, బెండా నానాజీ, అనపర్తి రమేష్, కొసనం ఏసు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి స్థాపన

ప్రజాశక్తి - కొవ్వూరు

ధర్మవరంలో పిఎంజెఎవై పథకంలో రూ.20 లక్షల నిధులతో మంజూరైన రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గారపాటి వెంకట కృష్ణ, సర్పంచ్ నేరేడుమిల్లి నాగమణి, కుందుల మోహన సురేంద్ర, రోహిణి కోమలి, ఎరుబండి వెంకట్రావు, సుంకర సత్తిబాబు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఆనందరావు

వాలీబాల్ పోటీలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అరిగెల శ్రీ రంగయ్య (ఎఎస్ఆర్) మెమోరియల్ జాతీయస్థాయి మెన్స్ డే అండ్ నైట్ వాలీబాల్ పోటీలను విజయవంతం చేయాలని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి 19 వరకు ఐదు రోజులపాటు గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహిస్తారు. గొల్లవిల్లి నిమ్మకాయల చినరాజప్ప కళ్యాణ మండపంలో బుధవారం ఎఎస్ఆర్ వాలీబాల్ టోర్నీ అధ్యక్షులు, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మాజీ జెడ్‌పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షతన టోర్నీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ ఆనందరావు మాట్లాడుతూ ఎఎస్ఆర్ పేరున ఎస్.యానాం బీచ్‌లో మహిళా బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. క్రికెట్ స్టేడియం నిర్మాణానికి తాను కృషి చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చిక్కం పెదబాబు, నల్లా బాపండి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, టిడిపి జిల్లా కార్యదర్శి గంధం పల్లంరాజు, డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఎఎంసి చైర్మన్ అధికారి జయ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులకు నిధులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని బొబ్బర్లంక నుంచి వద్దిపర్రు వరకూ ఆర్అండ్‌బి రహదారి మరమ్మతులు చేయడానికి రూ.70 లక్షల నిధులు మంజూరైనట్లు ఎంఎల్ఎ బండారు సత్యానందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల రద్దీ దృష్ట్యా రహదారి విస్తరణకు రూ.35 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. మెర్లపాలెం నుంచి లొల్ల ఆర్అండ్‌బి రహదారి నిర్మాణానికి రూ.3 కోట్ల మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ పనులన్నింటికీ త్వరలోనే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేస్తామని ఆయన తెలిపారురు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

దాతలకు స్వామి వారి చిత్రపటం అందజేత

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని బుధవారం ఆత్రేయపురానికి చెందిన అద్దేపల్లి వెంకటేశ్వరరావు, మాణిక్యాంబ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిత్యాన్నదాన నిధికి రూ.10,116 విరాళం ఇచ్చినట్లు ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి ఆలయం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, వారికి చిత్రపటాన్ని బహూకరించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను జగన్నాధపురంలోని ఎంఎల్ఎ కార్యాలయంలో 18 మంది లబ్ధిదారులకు సుమారు రూ.17.50 లక్షల విలువ చేసే చెక్‌లను ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్స నిమిత్తం ఆరోగ్యశ్రీ, ఇన్సూరెన్స్ లభించని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల రమేష్, పలివెల రవి అనంతకుమార్, గదుల సాయిబాబా, అంబటి సత్యనారాయణ చిన్న, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, బంగారు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బాబ్జిని అభినందిస్తున్న టిడిపి నాయకులు

బాబ్జికి పలువురి అభినందన

ప్రజాశక్తి - కొత్తపేట

టిడిపి జిల్లా అమలాపురం పార్లమెంటరీ కమిటీలో కొత్తపేట నియోజకవర్గం నుంచి పలువురికి స్థానం దక్కింది. ఉపాధ్యక్షులుగా ముత్యాల బాబ్జి, మారిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శిగా వంటిపల్లి సతీష్, అధికార ప్రతినిధిగా.మాసాబత్తుల ఆనందరావు, కార్యదర్శిగా వక్కపట్ల లక్ష్మీ సువర్చల, మీడియా కో ఆర్డినేటర్ రెడ్డి శ్రీనివాస్‌లకు కమిటీలకు స్థానం లభించింది. వీరంతా ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ముత్యాల బాబ్జిని పలువురు ఆయన గృహంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గనిశెట్టి వీరేష్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు పల్లి యేసు, కార్యదర్శి కడలి భీమ, టౌన్ కార్యదర్శి ఎలిశెట్టి ప్రభాకర్ , చిలకమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డివైఇఒగా వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కొత్తపేట

బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటేశ్వరరావు

కొత్తపేట డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డివైఇఒగా) కాంద్రేగుల వెంకటేశ్వరరావు బుధవారం స్థానిక బాలుర హైస్కూల్ నందు బాధ్యతలు స్వీకరించారు. ఈయన అంబాజీపేట ఎంఇఒగా పనిచేస్తూ కొత్తపేట ఇన్‌ఛార్జి డివైఇగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర రావును ఎంఇఒలు మట్టపర్తి హరిప్రసాద్, లీలావతి, ప్రధానోపాధ్యాయుల సంఘం బాధ్యులు, యుటి ఎఫ్, ఎస్‌టియు సంఘాల బాధ్యులు, ఎంఇఒ ఆఫీసు సిబ్బంది కలిసి దుశ్శాలువాలు కప్పి పూల బొకేలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

ఎ.వేమవరంలో విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న చింత అనురాధ, కుంచే రమణారావు

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

వైఎస్.జగన్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21, 22, 23 తేదీలలో జగన్ వాలీబాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో విజేతలకు బుధవారం ఎ.వేమవరం గ్రామంలో వైసిపి విద్యార్థి విభాగం రీజినల్ కో-ఆర్డినేటర్ జిల్లెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. మొత్తం 32 జట్లు ఈ టోర్నీలో పోటీ పడగా మొదటిస్థానంలో వైజాగ్ టీం నిలిచింది. రెండవ స్థానంలో మాగం జట్టు నిలిచింది. వైజాగ్ టీంకు కుంచే రమణారావు చేతుల మీదగా మొదటి బహుమతిగా రూ.25 వేల చెక్కు, ట్రోఫీ బహూకరించారు. రెండవ బహుమతి చింత అనురాధ చేతుల మీదగా రూ.15 వేల చెక్కు, ట్రోఫీ అందజేశారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జిల్లెళ్ళ రమేష్‌ను నాయకులు, గ్రామ పెద్దలు సత్కరించారు. కార్యక్రమంలో ఐటీ విభాగం జిల్లా అధ్యక్షులు తొరం గౌతమ్, నక్క చంద్రశేఖర్, వంటేద్దు వెంకనాయుడు, చీకట్ల కిషోర్, చెట్ల రామారావు, చిత్రపు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా కోడిపందేలు, గుండాట, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ హెచ్చరించారు. ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్‌ను బుధవారం సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక తనిఖీల్లో భాగంగా ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, గుండాట, పేకాట నిర్వహించకుండా ఇప్పటి నుంచే గ్రామాలలో ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. కోడి పందేలకు సంబంధించి ఏ విధమైన ఏర్పాట్లు చేసినా వారిపై కేసులు నమోదు చేయాలని సంబంధిత ఎస్ఐలను ఆదేశించామన్నారు. అలాగే ఎస్‌పి ఆదేశాల మేరకు కత్తులు తయారీ, కోడి కత్తులు కట్టేవారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేసేలా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అలాగే సంక్రాంతి సెలవలకు ఊళ్లకు వెళ్లేవారు తమ ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రికార్డులు పరిశీలించిన డిఎస్‌పి స్టేషన్ ఎస్ఐ పనితీరంపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్‌లో కేసులు పరిష్కారంలో పురోగతి సంతృప్తి గానే ఉందన్నారు. రెండు హత్య కేసులు విచారణలో ఉన్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సిఐ ఎం.మోహన్‌రావు, ఎస్ఐ జ్వాలాసాగర్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనోవికాస కేంద్రంలో పండ్లు, దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

లయన్ వరద సత్యనారాయణ 60వ పుట్టినరోజును కొంకాపల్లిలోని హరి మనో వికాసకేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అమలాపురం ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ లయన్ సూదా గణపతి అధ్యక్షతన పిల్లలకు పళ్లు, దుప్పట్లు అందజేశారు. క్లబ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ లయన్ వరద సత్యనారాయణకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ లయన్ పెచ్చెట్టి చంద్రమౌళి, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిక్కాల సతీష్, లయన్ జివిఎస్.మల్లిబాబు, లయన్ పట్నాల వెంకటరమణ,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బోళ్ల సుబ్బారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - రాజోలు:

సుబ్బారావు భౌతికకాయం వద్ద ఎంఎల్ఎ తదితరుల నివాళి (ఇన్‌సెట్)లో బోళ్ల సుబ్బారావు (ఫైల్)

టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం నియోజకవర్గం టిడిపి పరిశీలకులు బోళ్ల వెంకటరమణ తండ్రి బోళ్ల సుబ్బారావుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళు లర్పించారు. మంగళవారం సాయంత్రం రాజోలులోని తన నివాసంలో అస్వస్థతకు గురైన సుబ్బారావును కుటుంబ సభ్యులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స ప్రారంభించేలోగానే ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్, నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, గోదావరి డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు లంకే శ్రీనివాసరావు, గీత కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఆది విష్ణు తతదితరులు బోళ్ల సుబ్బారావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి వ్యవస్థాపక సభ్యునిగా సుబ్బారావు రాజోలు నియోజకవర్గంలో టిడిపి నిర్మాణం కోసం అందించిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. బుధవారం సుబ్బారావు అంత్యక్రియలు సోంపల్లి పుష్కర ఘాట్ సమీపంలోని శ్మశానవాటికలో జరిగాయి. రాజోలులోని సుబ్బారావు నివాసం నుంచి శ్మశానవాటిక వరకు ఆయన అంతిమయాత్ర నిర్వహించారు.

నదీ కోత ప్రాంతాన్ని జగ్గిరెడ్డి పరిశీలన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పరిశీలిస్తున్న చిర్ల జగ్గిరెడ్డి

రాజవరం గ్రామం పరిధిలో గల వశిష్ట చెంతనే ఉన్న లంక పంట పొలాలు ఇటీవల వరదలకు కోతకు గురై వందలాది ఎకరాలు కలిసిపోయాయి. బుధవారం కోతకు గురైన ప్రాంతాన్ని వైసిపి జిల్లా అధ్యక్షులు, నియోజ కవర్గ మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వందల ఎకరాల లంక భూమి వరదల సమయంలో కోతకు గురై నదీగర్భంలో కలిసిపోతోందని ఆవేదన వ్యక్తం చెందారు. ప్రభుత్వం ఇక మీదటైనా దీని మీద దృష్టి పెట్టి నష్ట నివారణ చర్యలు ఇంకా పెరగకుండా అరికట్టాలన్నారు. అక్కడ ఉన్న విలువైనటు వంటి లంక భూములు, పంట పొలాలు విలువైనవి కాబట్టి ఏటిగట్టు కూడా ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. ఇది డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద ప్రభుత్వం వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని చిర్ల జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, యువత, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు లక్ష్య సాధనకు ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని డిఇఒ పి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. గాడిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సెల్ఫ్ అసెస్మెంట్ టర్మ్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం టెన్త్ విద్యార్థులను ఇప్పటి వరకు జరిగిన సిలబస్ నుండి ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాకరం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. పదో తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని హెచ్ఎం జి.ఉదయ్ భాస్కర్ కి సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన స్వామి ఆలయానికి హుండీ అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరులో శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయానికి దాతలు హుండీ అందజేశారు. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త వెత్సా కోటి సూర్య ప్రకాశరావు, అనంతలక్ష్మి దంపతులు బుధవారం ఆలయ కమిటీ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఇఒ బి.నరేంద్ర కుమార్ ల సమక్షంలో ఆలయానికి హుండీని వితరణ చేశారు. అనంతరం నూతన హుండీని మంత్రోచ్ఛార ణల మధ్య ప్రత్యేక పూజలు చేసి, ప్రారంభించారు. అనంతరం సూరిబాబు దంపతులను ఆలయ కమిటీ సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పని ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం మరియు గ్రామములో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం నకు సంబంధించిన పలు ప్రాంతములు నుండి ఈ దేవస్థానం వచ్చే భక్తులకు మార్గ సూచికలు ఏర్పాటు చేయుట జరిగినది. ప్రస్తుతం వాటికి రంగులు చిన్న చిన్న మరమ్మత్తులు, వెల్డింగ్ సరిచేసి వాటి పై కాంతివంతమైన శ్రీ స్వామి వారి చాయా చిత్రము రాత్రి సమయములలో మెరిసే విధముగా ముద్రించి అతికించుటకు ఆశక్తి గల అర్హులైన వారు సూచిన ఒక్కంటికి ఎంత మొత్తము కోరుచున్నారో తెలుపుచూ కొటేషన్ ఆహ్వానించుచున్నాము. ది.07-01-2026 ఉదయం 11.00 గం॥లపు ఈ కార్యాలయం నందు అందించలెను. అర్హులైన తక్కువ ధరకు నాణ్యమైన విధముగా చేయువారిని ఎంచుకొనబడును. మిగిలిన వివరములకు ఆలయ కార్యాలయంనందు సంప్రదించవలెను. షరతులు షరా

టెండర్ షెడ్యూల్ ది.25-12-2025 ఉ.10.00 గం॥ల నుండి ది.07-01-2026 ఉ.10.30 గం॥వరకు విక్రయించబడును. రూ.500/-లు చెల్లించి టెండర్ షెడ్యల్ పొంది వారి ఆధార్ జిరాక్స్ కార్యాలయం నందు సమర్పించవలెను.

మిగతా వివరములకు 9491007575/9490225812

అయినవిల్లి
ది.24-12-2025
సం//-సహాయ కమీషనర్ & కార్యనిర్వహణాధికారి

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.131 of 2025 In AC No: 901 of 2015

Between:
Shriram Finance Limited, Amalapuram Branch, rep by its GPA holder
Subramaneswara Rao ...D.Hr.
Vs
Kesineni Sridevi & another ...J.Drs
Jdr1: Kesineni Sridevi,
W/o. Raghuveer, D.No.8-26, Heavens Residential School, Nagaram, Mamidikuduru (M) Dr.B.R.Ambedkar Konaseema District.

The above named D Hr company has instituted the above ARB EP against you, and the same stands posted to **02-01-2026** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R.Vidya Sankaram,
Amalapuram Advocate, Amalapuram
Dt.23-12-2025 Cell: 98492 93793

PASSPORT LOST

On **19-12-2025** at 5 PM while I was returning from Head Post Office, Rajamahendravaram along with my original passport bearing **No. R3003274** issued at Visakhapatnam dated **23-08-2017** when I reached Kotipalli Bus Stand, at xerox centre, Rajamahendravaram for taking colour xerox, I found missing the Original Passport. If anybody traced it, please inform the same to me.

KARAKA BHANU VAISHNAVI
D.No. 40-11-28, Mangalavarapupeta
Rajamahendravaram Urban-533101
Cell: 7399225511

PASSPORT LOST

On **19-12-2025** at 5 PM while I was returning from Head Post Office, Rajamahendravaram along with my original passport bearing **No. R3003273** issued at Visakhapatnam dated **23-08-2017** when I reached Kotipalli Bus Stand, at xerox centre, Rajamahendravaram for taking colour xerox, I found missing the Original Passport. If anybody traced it, please inform the same to me.

KARAKA VAISALI
D.No. 40-11-28, Mangalavarapupeta
Rajamahendravaram Urban-533101
Cell: 9391280160

మహారాజశ్రీ I వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, రాజమండ్రి
E.P.No. 14/2025
OS No. 40/2022

Between :
T.V. లక్ష్మి సత్యనారాయణ వగైరాలు– DHr's
మరియు
సింగంశెట్టి కోమల దీప్ S/o. వెంకటేశ్వరరావు, ప్రొప్రైటర్ బెనెల్లి బైక్ షోరూం మరియు బరిస్టా కాఫీ షాప్, హిందు, వయస్సు 33 సం॥, తాడువాయి కాంప్లెక్స్, డో.నెం. 79-2-1/1, తిలక్‌రోడ్, రాజమహేంద్రవరం - JDr

ప్రకటన

పై నెంబర్ గల E.P. గ్రంధములో J.Dr. అయిన సింగంశెట్టి కోమల దీప్ గారికి శ్రీకోర్టువారు ఎన్నిసార్లు నోటీసులుపంపినను అమలు జరగనందున పై E.P. గ్రంధమును శ్రీకోర్టువారు ది.31-12-2025 తేదీకు J.Dr. యొక్క హాజరు నిమిత్తం వాయిదా వేసినారని, పై E.P. గ్రంధములో J.Dr. కు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై తేదీన ది.31-12-2025 తేదీ ఉ. 10-30 ని॥ లగాయితూ కోర్టులో స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తెలియజేసుకోవలెనని లేని యెడల పై E.P. గ్రంధమును శ్రీ కోర్టువారు J.Dr. పరోక్షమందు తీర్మానించుదురని యీ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారి అనుమతితో

శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు
రాజమండ్రి పిటీషనర్ తరుపు అడ్వకెట్
20-12-2025 రాజమండ్రి

దస్తావేజులు పడిపోయినవి

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం గ్రామానికి చెందిన పెన్మెత్స పార్వతి భర్త భాస్కర రాజు అను నేను ఆత్రేయపురం గ్రామం రెవెన్యూ పరిధిలోగల సర్వే నెం.207-2a, 0.47ట్లు భూమికి సంబంధించి నా వద్ద గల ఒరిజినల్ దస్తావేజు ది, 08-07-1983 సం॥,877/1983 నెంబరు గల ఒరిజినల్ క్రయ దస్తావేజును ఆత్రేయపురం గ్రామంలో సెంటర్లో జిరాక్సు తీయించుకుని ది.27-10-2025 తేదిన ఇంటికి వెళ్ళుచుండగా ఒరిజినల్ దస్తావేజులు మార్గమధ్యలో జారిపడి పోయినవి. వెతికినప్పటికీ దస్తావేజులు దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల క్రింద చిరునామాకు తెలియజేయగలరు

పెన్మెత్స పార్వతి
భర్త భాస్కర రాజు , ఆత్రేయపురం (మండలం
డోర్ నెంబరు 1-39, సెల్.9705503242

దస్తావేజులు పడిపోయినవి

డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం గ్రామనికి చెందిన పెన్మెత్స అప్పలరాజు గారి కుమారుడు అయినా భాస్కరరాజు అను నేను నా పేరున ఉన్న సర్వే నెం.207-2a లో గల0.90 సెంట్లు భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు దస్తావేజు నెం.340/2004రు, దస్తావేజు నెం.794/1995, దస్తావేజు నెం.150/1982 గల ఒరిజినల్ క్రయదస్తావేజులను తీసుకుని నేను ఆత్రేయపురం గ్రామంలో సెంటర్లో గల జిరాక్సు తీసుకుని ది.27-10-2025 తేదీన తీసుకుని ఇంటికి వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి. చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలు వెతికిన దొరకలేదు. ఎవరికైనా దొరికినయెడల క్రింది చిరునామాకు తెలియజేయగలరు

పెన్మెత్స భాస్కర రాజు
తండ్రి అప్పలరాజు ఆత్రేయపురం , ఆత్రేయపురం మండలం
డోర్ నెంబర్1-39, సెల్.9705503242

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.3729 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff
And
Sri Yerramilli Venkata Satyavathi, S/o. Sri Radha Krishna Vara Prasad, aged about 58 years, Occ: Sole Proprietor, Iron and Cement, Siva Ram Iron and Metal Dealers, R/o. D.No.5-95, Satya Sai Nagar, Opp. Vetarnary Hospital, Ambajipeta, East Godavari District, Andhra Pradesh-533214 ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,00,069.03Ps. (Rupees Two Lakh Sixty Nine and Three Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **28-01-2026** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.3381 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff
And
Sri O. Venkateswara Rao, S/o. Sri AmmiRaju, aged about 68 years, Occ; Business, Sri Vijayalaxmi Finance, R/o. D.No. 4-47, Katrenikona, East Godavari - 533212 …Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,90,298.02Ps. (Rupees One Lakh Ninety Thousand Two Hundred Ninety Eight and Two Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **20-01-2026** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036